క్లుప్తంగా

విజయవంతం చేయాలి



వర్ధన్నపేట : ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా నేడు(ఆదివారం) వర్ధన్నపేటలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'హలో మాదిగ.. చలో వర్ధన్నపేట' సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని మాదిగలు, మాదిగ ఉప కులాలు, ఆయా వర్గాల ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. నాయకులు గోలి సుధాకర్, సీనపెల్లి రాజు, ఓదేలు, చంద్రయ్య, ప్రభాకర్, రాజు, సాంబరాజు, దినేష్, కొమురయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



నర్సంపేట రూరల్ : తమను రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంలు సుజాత, చంద్రకళ అన్నారు.ఈ మేరకు నర్సంపేట మండలంలోని భాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ స్వర్ణలతకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా 1,520 మంది ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చిందని, దీంతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈనెల 15 నుంచి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీలత, రజిత పాల్గొన్నారు.

డివిజన్ కమిటీ ఎన్నిక



టి.స్వామినాథ్

నర్సంపేట : నర్సంపేట డివిజన్ ఆర్ఎంపీ, పీఎంపీల డివిజన్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా నల్లబెల్లి మండల అధ్యక్షుడు చక్రపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా ఎ.వెంకటనారాయణ, డివిజన్ అధ్యక్షుడిగా టి.స్వామినాథ్, ప్రధాన కార్యదర్శిగా కె.భరత్‌కుమార్, కోశాధికారిగా జన్ను నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఉల్లంగుల చంద్రమౌళి, జి.వేణుగోపాల్, ఎండి.రహీమొద్దీన్, మక్క శ్రీరాములు, ప్రచార కార్యదర్శిగా జి.కిరణ్, సంయుక్త కార్యదర్శి నల్గొండ సుధాకర్, మొద్దు వేణు, కార్యవర్గ సభ్యులుగా కోడూరి సాంబయ్య, ఆకుతోట రాజేందర్, ముదురుకోళ్ల జనార్దన్, పొన్నం రమేష్, బి.ధనుంజయ్, సార సాంబశివుడు, ఆర్.వెంకన్న, కె.వెంకటేశ్వర్లు, పి.అనిల్, కోరే రమేష్, ఎం.సుధాకర్, ఎ.సుధాకర్, పి.జీవన్, బాబురావు, దామోదర్‌రెడ్డి, నరేష్, అనిల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విలీన హామీ అమలయ్యేనా!

- చెన్నారావుపేటలో కలిపేదెప్పుడు!
- అధికారుల నిర్లక్ష్యంతో తప్పని తిప్పలు
- నేటికి పరిష్కారం కాని సమస్య



పాత ముగ్దుంపురం జీపీ భవనం



ధర్నా, రాస్తారోకో చేస్తున్న ప్రజలు (ఫైల్)

చెన్నారావుపేట : కూతవేటు దూరంలో ఉన్న చెన్నారావుపేట మండలంలో పాత ముగ్దుంపురం గ్రామాన్ని విలీనం చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదు.. ప్రభుత్వ ఆదేశాలు, అధికారుల నిర్లక్ష్యానికి పాత ముగ్దుంపురం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్, హైదరాబాద్‌లోని కమిషనర్, స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు వినతులు అందించిన సమస్య పరిష్కారం కావడం లేదు.

చెన్నారావుపేట.. పాత ముగ్దుంపురం గ్రామాలు జంటగా ఉంటాయి.. రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల విభజనలో భాగంగా గ్రామ పంచాయతీ తీర్మానాలతో సమీపంలోని గ్రామాల్లో కలపడానికి ఆదేశాల జారీచేసింది. ఈ క్రమంలో ముగ్దుంపురం గ్రామాన్ని గ్రామ పంచాయతీ తీర్మానంతో నర్సంపేటలో కలిపారు. ఈ సందర్భంగా పాత ముగ్దుంపురం వేరు చేసి ముగ్దుంపురం గ్రామాన్ని మాత్రమే వేరు చేయాల్సిన అధికారులు రెవెన్యూ గ్రామం మొత్తాన్ని నర్సంపేటలో విలీనం చేశారు.

పరిష్కారం కాలేదు

పాత ముగ్దుంపురం గ్రామ పంచాయతీని తీర్మానం లేకుండా నర్సంపేటలో కలపడం పట్ల స్థానికులు ఒక్కటిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 2016 డిసెంబర్ 19న నర్సంపేట–నెక్కొండ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేశారు. అప్పటి తహసీల్దార్ సుభాషిణి, ఎస్సై జగదీష్ గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.

సర్పంచ్ ఏకగ్రీవంతో..

స్థానిక ఎన్నికల సమయంలో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా గెలిపిస్తే పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేటలో విలీనం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు, పెద్దలు హామీ ఇచ్చారు. అప్పుడు హామీ ఇచ్చిన నాయకులు, పెద్దలు ఇప్పుడు మాట్లాడకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సర్టిఫికెట్ల కోసం తప్పని ఇబ్బందులు

కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సర్టిఫికెట్లు, ఇతర పనులు చేయించుకున్న విద్యార్థులు, ప్రజలు నర్సంపేటకు వెళ్లడానికి ఇబ్బంది తప్పడం లేదు. పనులు కూడా ఆలస్యంగా అవుతున్నాయి.. అక్కడికి వెళ్లిన ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సగం.. సగం

గ్రామ పంచాయతీలను విలీనం చేస్తున్న సమయంలో ముగ్దుంపురం, గురిజాల, అమీన్‌పేట, సూరిపల్లి, జీజీఆర్‌పల్లి, చిన్న గురిజాల, పాత ముగ్దుంపురం గ్రామాలను నర్సంపేటలో కలిపారు. కానీ రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ పరిపాలన నర్సంపేటకు, నెక్కొండకు వెళ్లాయి. పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు చెన్నారావుపేట మండలంలోనే కొనసాగుతున్నాయి. దీంతో ప్రజలు, పాలకులు ఇబ్బందులు పడుతున్నారు.

హామీ నెరవేర్చలేదు



పాత ముగ్దుంపురం గ్రామాన్ని నెల రోజుల్లో చెన్నారావుపేటలో కలుపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు హామీ నెరవేర్చలేదు. ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తాం.

-మేకల సదయ్య, ఉప సర్పంచ్

ఇబ్బంది పడుతున్నారు



ఎలాంటి తీర్మానం లేకుండానే పాత ముగ్దుంపురం గ్రామాన్ని నర్సంపేటలో కలిపి విద్యార్థులు, రైతులు, మహిళలు, ఇతర ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇస్తున్నారే కానీ అమలు కావడం లేదు. హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి.

-ననుమాస కర్ణాకర్, కో ఆప్షన్ సభ్యుడు

పది రోజుల్లో పూర్తవుతుంది..



పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేటలో కొనసాగించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఇటీవల కలిశాము. ఇచ్చిన హామీ మేరకు పది రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తాం. ప్రజలు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

- సుంకరి లావణ్య,
పాత ముగ్దుంపురం సర్పంచ్

శిశువుకు ముర్రుపాలు పట్టించాలి



ఖానాపురం: సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



నర్సంపేట: సఖి సేవలను వివరిస్తున్న శోభారాణి

నర్సంపేట : అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలు పట్టించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఝాన్సీ అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని శాంతినగర్, హరిజనవాడ, సంజయ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అలాగే సఖి కేంద్రం అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెలివరీ అయిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. సఖి కేంద్రం లీగల్ అడ్వకేట్ శోభారాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు అనేక రకాల హింసలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దార్ల రమాదేవి, రాయిడి కీర్తిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు రాధ, ఉమాదేవి పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పిల్లలకు తల్లి ముర్రుపాలు పట్టించాలని సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగాపురంలో అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ విద్య, సూపర్‌వైజర్ రాధ, హెచ్ఎం రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు ఊర్మిళ, హేమలత, ఆశ వర్కర్లు సంధ్య, అరుణ, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్, దబ్బీరుపేట గ్రామాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసంతో పాటు సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఏసీడీపీఓ హేమలత, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి మాట్లాడుతూ.. పిల్లలకు తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమ, వార్డు సభ్యులు వినోద, లక్ష్మీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది విజయకుమారి, శమంతకమని, అనసూర్య, జ్వలిత, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య ఎంతో సులభం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

వర్ధన్నపేట : సార్వత్రిక విద్య ఎంతో సులభమైందని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్‌రావు మాట్లాడుతూ.. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొంద గోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల్లో కో ఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. అనంతరం ఎంఈఓ రంగయ్య మాట్లాడుతూ.. ప్రవేశాలకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆగస్టు 10లోగా ఫీజు చెల్లించాలన్నారు. ఆగస్టు 31 వరకు అపరాధ రుసుముతో చెల్లించే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ల కోసం 79815 66031, 94419 40847 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అడువ సురేందర్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ తాటిపాముల రమేష్, ఉపాధ్యాయులు దేవయ్య, మనుజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, లింగమూర్తి, పీఎస్ హెచ్ఎం నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి



టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీ నాగమణి

సంగెం : రైతులు తమ పశువులు వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎనిమల్ డయాగ్నస్టిక్ ల్యాబోరేటరీ ఇన్‌చార్జ్ ఏడీ డాక్టర్ నాగమణి అన్నారు. శనివారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో పశువులకు ముద్ద చర్మం, గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. టీకాల పనితీరును పరీక్షించడానికి టీకాలు వేసిన పశువుల రక్తం నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, పశువైద్యాధికారి వల్లె రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించాలి



నర్సంపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ భూమాటి నవీన్‌రావు అన్నారు. ఈ మేరకు స్మార్ట్ లివింగ్‌లో భాగంగా శనివారం హరిత్‌భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని అన్నారు. రమేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అశోక్

సంగెం : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి అశోక్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సాధారణంగా డెంగీ, మలేరియా, చికున్ గున్యా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు కారణమయ్యే దోమలు వృద్ధి చెందకుండా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, తాగిపడేసిన కొబ్బరి బోండాలు, ఖాళీ డబ్బాలు, కొబ్బరి చిప్పలు తొలగించుకోవాలన్నారు. కండ్ల కలక అంటువ్యాధి అని వచ్చిన వారు జాగ్రత్తలు తీసుకుని బయట తిరగకుండా ఉండాలన్నారు. తాగునీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ కళావతి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముత్తోజిపేట టోల్‌ప్లాజా ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు, బంధువులు

నర్సంపేట రూరల్: టోల్‌ప్లాజాలో పనిచేస్తున్న సురేందర్ కుటుంబానికి చేయూతనివ్వాలని ముత్తోజిపేట గ్రామస్తులు, బంధువులు శనివారం ధర్నా చేశారు. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటకు చెందిన గీసపాక సురేందర్ గ్రామంలోని టోల్‌ప్లాజాలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈక్రమంలో ఈనెల 3న ఉదయం టోల్‌ప్లాజాకు వెళ్లి అనుమతి తీసుకుని తన వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్‌కు రైలులో వెళ్తున్నాడు. ఆలేరు–భువనగిరి మధ్యలో ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్స అందించారు. వైద్య ఖర్చులకు, కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని కోరుతూ టోల్‌ప్లాజా ఎదుట ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్, ఎస్సై చరణ్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు.

నిధులు కేటాయించాలి

గీసుకొండ : మండలంలోని కొమ్మాల అంగడి అభివృద్ధికి నిధులు కేటాయించి, కనీస సౌకర్యాలు కల్పించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు. శనివారం కొమ్మాల అంగడిని సంఘం నాయకులతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. అంగడిలో తాగునీరు, విశ్రాంతి కోసం రేకుల షెడ్లు, నీటి తొట్లు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య, కమిటీ సభ్యులు కోడి శ్రీను, గాదం కుమారస్వామి, చల్లా కొమురయ్య, లింగయ్య, పులిగిల్ల సుధాకర్, కుక్కల రాజు, వడ్డే రవి, పేర్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తల్లి, కూతురు అదృశ్యం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ గరీబ్‌నగర్‌కు చెందిన లిఖిత తన ఏడాదిన్నర కూతురితో అదృశ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గరీబ్‌నగర్‌కు చెందిన కాశబోయిన నర్సింహస్వామి కూతురు లిఖితకు గతంలో పెళ్లి కాగా విడాకులు తీసుకుంది. కొత్తగూడెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం అశోక్‌తో ప్రేమలో పడి అతడిని వివాహం చేసుకుంది. ఆమెకు రికిత అనే కూతురు జన్మించింది. కాగా, లిఖిత కూతురిని తీసుకుని ఈనెల 3న ఇంటి నుంచి వెళ్లిపోయింది. గరీబ్‌నగర్‌కు చెందిన అజ్జు అనే వ్యక్తి లిఖితకు మాయమాటలు చెప్పి తీసుకుని వెళ్లాడని, తన కూతురు, మనవరాలు ఆచూకీ తెలపాలని శనివారం నర్సింహస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

పుస్తకావిష్కరణ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వీఎస్ హరిహరన్, అసోసియేట్ ప్రొఫెసర్ శేశబట్టార్ ఫణీంద్ర హైడ్రాలిక్స్ అండ్ న్యూమాటిక్స్ అనే అంశంపై పుస్తకాన్ని రచించారు. విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు.

నోట్‌బుక్స్ పంపిణీ

గీసుకొండ : గీసుకొండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హనుమకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 900 నోట్ బుక్స్‌లను ఉచితంగా పంపిణీ చేశారు.

నియామకం

నల్లబెల్లి : సమాచార హక్కు చట్టం కమిటీ మండల అధ్యక్షుడిగా శనిగరం గ్రామానికి చెందిన నీల సుధాకర్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్షీరాభిషేకం

రాయపర్తి : రైతుల రుణమాఫీ ప్రకటనను హర్షిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు శనివారం పెర్కవేడు గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు.

గండ్లు పూడ్చివేత

ఖానాపురం : పాకాల ఆయకట్టు పరిధిలోని సంగెం, తుంగబంధం కాల్వలకు ఇటీవల కురిసిన వర్షాలతో భారీగా గండ్లు ఏర్పడ్డాయి. దీంతో కాల్వల వెంట నీరు వెళ్లకుండా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కాల్వలకు పడిన గండ్లను పూడ్చి వేయిస్తున్నారు.

'నష్ట పరిహారం అడ్డుకుంటున్నది పెద్ది'

నల్లబెల్లి : రాజకీయ లబ్ధి కోసం గతేడాది పంటలు నష్టపోయిన రైతులకు మంజూరైన నష్టపరిహారాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అడ్డుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బియ్యం అందజేత

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఎండీ యాకూబ్ ఇటీవల మృతి చెందాడు. కాగా శనివారం గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి 50 కిలోల బియ్యం, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి రూ.2 వేలు, మేరుగు బాబు 25 కిలోల బియ్యం అందజేశారు.

డబ్బా దుకాణంలో చోరీ

చెన్నారావుపేట : చెన్నారావుపేటకు చెందిన బెట్టబోయిన భద్రయ్య డబ్బా దుకాణంతో జీవనం సాగిస్తున్నాడు. రోజు వారి మాదిరిగానే శుక్రవారం రాత్రి దుకాణం మూసి వేశాడు. అర్ధ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దుకాణానికి ఉన్న తాళాలు పగులగొట్టి అందులో ఉన్న రూ.3వేల నగదు, మూడు ఫుల్ బాటిళ్ల మద్యం, సబ్బులు, సిగరెట్‌లు, కోడిగుడ్లు, సుమారు రూ.5వేల విలువ గల ఇతర సామగ్రి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

తెరుచుకోని మీసేవ కేంద్రం

పర్వతగిరి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మీసేవ కేంద్రం శనివారం మధ్యాహ్నం 12 గంటలైన తెరుచుకోలేదు. ఆధార్ కార్డులలో తప్పులను సవరించుకునేందుకు వచ్చిన లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నర్సంపేట : నర్సంపేటలోని గీతాంజలి డీజీ స్కూల్ విద్యార్థులు ఈనెల 7వ తేదీన రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో ఆర్‌డీఎఫ్ విద్యార్థులు..

పర్వతగిరి : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు తెలిపారు.

రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

నెక్కొండ : రైతులకు పరిహారం అందించి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

ఓదార్చే సమయం కాంగ్రెస్ నాయకులకు లేదు

దుగ్గొండి : రైతులు ఆపదలో ఉండగా ఓదార్చడానికి సమయం లేని కాంగ్రెస్ నాయకులు పంట నష్టం కోసం కలెక్టర్‌కు విన్నవించడం విడ్డూరంగా ఉందని రైతుబంధు మండల కోఆర్డినేటర్ తోకల నర్సింహారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాట్ల భద్రయ్య, ప్రశాంత్, సుధాకర్, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

పర్వతగిరి : మండల తహసీల్దార్‌గా వీరగంటి విజయసాగర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కాగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విజయసాగర్‌ను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. అలాగే మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దుగ్గొండి తహసీల్దార్‌గా రవిచంద్రారెడ్డి

దుగ్గొండి : మండల తహసీల్దార్‌గా రవిచంద్రారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన రవిచంద్రారెడ్డికి కోమాండ్ల రాజు ఆధ్వర్యంలో వీఆర్ఏలు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి : తహసీల్దార్‌గా విధుల్లో చేరిన ఎం.శ్రీనివాస్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

జీపీ కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వం

నర్సంపేట రూరల్ / చెన్నారావుపేట/నెక్కొండ : నెల రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం జీపీ కార్మికులను విస్మరిస్తోందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాదాసి అశోక్ అన్నారు. ఈ మేరకు ఆయా మండల కేంద్రంల్లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సంగెం : తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జి.రాజ్‌కుమార్ శనివారం సంగెం, కుంటపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్ఏలు సత్యదేవ్, ప్రవీణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నర్సంపేట: ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ: మాట్లాడుతున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని, తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు మీ ఇంటికి.. మన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 22వ డివిజన్ సాయినగర్‌లో ఇంటింటికి పర్యటిస్తూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.5లక్షల విలువ చేసే ఇందిరమ్మ ఇంటి పథకం అమలవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, సదరం సర్టిఫికెట్ల ప్రక్రియ నిరంతరం కొనసాగించి అర్హులందరికి అందజేస్తారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి గెలుపునకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దండెం రతన్‌కుమార్, వేముల సారంగంగౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పాగరు దేవేందర్, జీవుల కార్తీక్, సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వాలి

నెక్కొండ : తొమ్మిదేళ్లు గడుస్తున్నా నేటికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అర్హులకు రేషన్ కార్డులు తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పాలిశెట్టి భానుప్రకాశ్, రామారపు రాము, కృష్ణంరాజు, కార్తీక్, కమలహాసన్ ఉన్నారు.

గణితంపై పట్టు సాధించాలి



రాయపర్తి : విద్యార్థులకు గణితంపై పట్టును సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీఈబీ సెక్రటరీ గారె కృష్ణమూర్తి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించుటకు గణితం బోధించే ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అభ్యాస దీపికలు, వర్క్‌బుక్స్ ద్వారా సులభతరం చేసేందుకు అవగాహన కల్పించారు. ఆటపాటలతో గణిత పజిల్స్ ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పులి ఆనందం, హెచ్ఎం ఉమాదేవి, ఆర్‌పీలు రజినీకాంత్, సతీష్‌కుమార్, సీఆర్‌పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.